జిల్లా కేంద్రంలో ఘనంగా వేడుకలు

రాములోరికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పల్లా

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 17 : జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ (మూలబావి) ఏరియా శ్రీ హనుమత్ రామనాథ సహిత శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం, గుండ్లగడ్డ ఉమామహేశ్వర దేవాలయం, సంజయ్‌నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి గుడితోపాటు పలు ప్రాంతాల్లో బుధవారం శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పాత బీటు బజారులో జరిగిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దంపతులు పాల్గొని పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆదిత్యశర్మ సామగాన కీర్తనల మధ్య కల్యాణం వైభవంగా జరిగింది. వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునాలింగయ్య, అర్బన్ సీఐ రఘుపతిరెడ్డి, ఎస్సై సృజన్, మున్సిపల్ కౌన్సిలర్లు, వనిత గ్రేటర్ క్లబ్ అధ్యక్షురాలు మాధంశెట్టి వరూధిని, గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, అనుజ, నాగమణి, రవీందర్, సంతోశ్, వాసు దేవిక, మంజుల చిదంబరం, ప్రభలిక, సోమరాజు, లత, శ్వేత, ధనలక్ష్మి, సుజాత, కళావతి, మానస పాల్గొన్నారు.

జనగామ ఆలయంలో ఉత్సవమూర్తులు

స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా

వైభవంగా సీతారాముల కల్యాణం

తాటికొండలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 17 : మండల కేంద్రంలోని తిరుమలనాథ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం ఘనంగా జరిగింది. అర్చకులు రామానుజాచార్యులు, ఆలయ ధర్మకర్త కలకోట రంగాచార్యులు, విగ్రహాల దాత సరాబు ఆంజనేయులు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, యాదమ్రీనివాస్, గోలి శ్రీనివాస్, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, గౌరిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. శివునిపల్లి వేంకటేశ్వరాలయంలో అర్చకుడు రఘునాథాచార్యులు, ఆలయ ధర్మకర్త గోలి ప్రశాంత్ లక్ష్మి, భానుప్రకాశ్, హరిప్రియ, వీటి శ్రీనివాస్, శివునిపల్లి నగరేశ్వరాలయంలో పురోహితుడు శేఖర్, పడకంటి కృష్ణమూర్తి, పార్శి కృష్ణారావు, నాగబండి వెంకట్రాంనర్సయ్య పాల్గొన్నారు. తాటికొండలో జరిగిన స్వామివారి కల్యాణంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో అర్చకుడు సౌమిత్రి లక్ష్మణాచార్యులు, ఆలయ చైర్మన్ పండుగ బద్రి, మాజీ సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డి, రాపోలు మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాల, చిల్పూరు, పల్లగుట్ట, కృష్ణాజిగూడెం, రాజవరం, లింగంపల్లి, కొండాపూర్‌లో సీతారాముల కల్యాణం ఘనంగా జరిగింది. నష్కల్‌లో స్వామివారికి ఆల య చైర్మన్ కోరుకొప్పుల హరికిషన్ పట్టువస్త్రాలు తీసుకురాగా అర్చకులు కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థిని కడియం కావ్య, ఎంపీటీసీ పాశం శిరీషాసురేశ్‌కుమార్, చిల్పూరు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, మాజీ సర్పంచులు కర్ణకంటి స్వప్నావెంకటేశ్, మామిడాల లింగారెడ్డి, భూక్యా సుధాకర్, నాయకులు భాస్కర్‌రెడ్డి, రాజిరెడ్డి, మోడం భిక్షపతి, చిర్ర రాజు, మోడం స్వామి, భూక్యా తిరుపతి, గంగుల రవీందర్‌రెడ్డి, సునీల్ పాల్గొన్నారు.

శివునిపల్లిలో ఉత్సవమూర్తులను తీసుకొస్తున్న భక్తులు

నష్కల్‌లో స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు తీసుకొస్తున్న ప్రజాప్రతినిధులు, భక్తులు

పాలకుర్తిలో జరిగిన వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్ : వల్మిడిలో కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి దంపతులు

జఫర్‌గఢ్ : సాగరంలో ఉత్సవమూర్తులతో అర్చకులు, భక్తులు

కమనీయం.. రమణీయం

- ఘనంగా సీతారాముల కల్యాణం
- వల్మిడి, పాలకుర్తి, జీడికల్, చిల్పూరు ఆలయాల్లో వేడుకలు
- అతిథులుగా హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యేలు యశస్వినీరెడ్డి, కడియం శ్రీహరి
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు

పాలకుర్తి రూరల్, ఏప్రిల్ 17: వాల్మికి మహాముని నడయాడిన నేల, తెలంగాణలో రెండో భద్రాద్రిగా వెలుగొందుతున్న మండలంలోని వల్మిడిలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం రాములోరి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. అభిజిత్ లగ్న పునర్వసు నక్షత్ర సుముహూర్తమున సీతారాముల విగ్రహాలను గుట్టపైకి తీసుకొచ్చారు. వేడుకలకు ముఖ్యఅతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి దంపతులు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. సీతారాములుకు ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి దంపతులు వేర్వేరుగా పట్టువస్త్రాలు సమర్పించారు. అర్చకులు గోపీ కృష్ణచార్యులు, శశికాంత్ చార్యులు, కృష్ణమాచార్యులు. కల్యాణం సుందర రామాచార్యులు, దేవగిరి సునీల్‌శర్మ స్వామి వారి కల్యాణం నిర్వహించారు. జనగామ డీసీపీ సీతారాం, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సైలు ఎం సాయి ప్రసన్నకుమార్, బండి శ్రావణ్‌కుమార్, చెన్న కేశవులు, ఎం లింగారెడ్డి నేతృత్వంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి మాట్లాడుతూ వల్మిడి ఆలయాన్ని రెండో భద్రాద్రిగా అభివృద్ధి చేస్తానన్నారు. మరోవైపు పాలకుర్తిలోని పాటిమీది ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. పాలకుర్తి, వల్మిడి, బమ్మెర ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, కాకిరాల హరిప్రసాద్‌రావు, పెద్దగాని సోమయ్య, బీ అశోక్‌రెడ్డి, వీరమనేని యాకాంతారావు, గంగు రఘుశర్మ, జలగం కుమార్, తహసీల్దార్ టీ వెంకటేశం, ఎంపీడీవో ఆవుల రాములు, డీఈలు కూనమల్ల సంధ్యారాణి, ఎఫ్ఎల్ చారి, కోడూరు నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : వల్మిడిలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నర్మెటలో..

నర్మెట : మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయం, మచ్చుపహాడ్, వెల్దండలోని ఆంజనేయస్వామి ఆలయంలో, అమ్మాపురం, హన్మంతాపూర్‌లోని రామాలయాల్లో సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకల అనంతరం ఉత్సవ కమిటీల నేతృత్వంలో భక్తులకు అన్నదానం చేశారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండలంలోని ఆలీంపూర్ హనుమాన్ ఆలయంలో బుధవారం నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకల్లో ఎంపీటీసీ ఎండీ మసూద్ స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. రిటైర్డ్ సైనికుడు దండ్యాల కరుణాకర్‌రెడ్డి భక్తులకు అన్నదానం చేశారు. బచ్చన్నపేటలోని భక్తమార్కండేయ స్వామి ఆలయం, చెన్నకేశవ, హనుమాన్, ఎద్దుగూడెం హనుమాన్ ఆలయంలో సీతారాముల కల్యాణం ఘనంగా జరిగింది. పురోహితులు ఆర్వపల్లి కృష్ణశర్మ, ఆలయ పూజారులు గణపురం ఆనంద్, మహంకాళి సత్యనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమంలో మచ్చ నరేందర్, గుర్రపు బాలరాజు, మంగళంపల్లి కృష్ణమూర్తి, వేముల బాలరాజు, శ్రీనివాస్, పెండెం నగేశ్, గణపురం నగేశ్, సత్యనారాయణ, రమేశ్, ఎద్దు ప్రభాకర్, హరీశ్, ప్రమోద్, చంద్రమౌళి పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండలంలోని జీడికల్ సీతారామచంద్రస్వామి ఆలయంలో రాములోరి కల్యాణం ఘనంగా జరిగింది. శ్రీరాముడు, లక్ష్మణుడు, హనుమంతుడి విగ్రహాలను ఓ వాహనంపై, సీతమ్మ తల్లి విగ్రహాన్ని మరోవాహనంపై భక్తులు తీసుకురాగా అర్చకులు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారులు మురళీకృష్ణమాచార్యులు, రాఘవాచార్యులు, ఈవో వంశీ, సిబ్బంది కేకే రాములు, భరత్‌కుమార్, మల్లేశం, చల్ల రాజేందర్‌రెడ్డి, వీ మధు పాల్గొన్నారు. నవాబుపేటలోని కోదండ రామాలయంలో రవికిరణాచార్యుల నేతృత్వంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారులు లక్ష్మీనరసింహాచార్యులు, కృష్ణమూర్తి, మత్స్యగిరి ఈవో, నవాబుపేట ఆలయ ప్రత్యేకాధికారి మోహన్, సీనియర్ అసిస్టెంట్ కుర్రెముల మోహన్, సిబ్బంది రవితేజ, సరోజని, వసంత, రమేశ్, లక్ష్మి, శారద, ఎల్లగౌడ తదితరులు పాల్గొన్నారు. లింగాలఘనపురంలోని శివాలయంలో రాములోరి కల్యాణాన్ని పూజారి అవ్వారు ఉమానాథ్‌శర్మ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, కారోబార్ బోయిని సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : మండల కేంద్రంలోని దొడ్డి గుట్టపైనున్న రామాలయంలో సీతారాముల కల్యాణాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి కవిత, ఎంపీటీసీ పేర్ని ఉషారవి స్వామివారికి వస్త్రాలను సమర్పించారు. కంచనపల్లి, ఖిలాషాపురం, కోమల్ల, గోవర్ధనగిరి గ్రామాల్లోనూ రాములోరి కల్యాణం నిర్వహించారు.

అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఎంపీపీ మేకల వరలక్ష్మి-నరేందర్, సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు పోకల శివకుమార్, నాయకులు కోళ్ల రవిగౌడ్, గాదె మహేందర్, నీలం ఐలేశ్, యువరాజు, బచ్చు చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : మండల కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘ భవనంలో అర్చకుడు ఉప్పల రమేశ్‌శర్మ నేతృత్వంలో సీతారాముల కల్యాణం నిర్వహించగా, మహేశ్వరం నగేశ్, శోభ దంపతులు కల్యాణ తంతు కొనసాగించారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఈదునూరి రామచంద్రారెడ్డి, కార్యదర్శి చల్మారెడ్డి, సంఘం మాజీ అధ్యక్షుడు ఈదునూరి నర్సింహారెడ్డి, కాసారపు ధర్మారెడ్డి, బూత్కూరు అశోక్ రెడ్డి, వేణు, గోలి రవీందర్‌రెడ్డి, సోమిరెడ్డి, మహిళలు ఉప్పల లలిత, పెద్దాపురం శాంత పాల్గొన్నారు. సీతారాంపురంలోని శివాలయ ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ బస్వ సావిత్రి-మల్లేశం దంపతులు పాల్గొన్నారు. ఇక పెద మడూరులో అర్చకుడు మూటకోడూరు శ్రీనివాస్‌శర్మ వేడుకలు నిర్వహించారు. చినమడూరులో జరిగిన రాములోరి కల్యాణ వేడుకలకు ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం, నాయకులు తోటకూరి పాండుకృష్ణ, వంగ దశరథ, నరేశ్, మాసంపల్లి సాత్విక్, సీతారాంపురం మాజీ సర్పంచ్ రెడ్డిరాజుల రమేశ్, మహ్మద్ జకీర్, పులిగిల్ల వెంకన్న, దుద్దుల పరశురాములు పాల్గొన్నారు.

జనగామ రూరల్ : పెంబర్తిలో జరిగిన వేడుకల్లో మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, భక్తులు

నర్మెట : వెల్దండలో ఉత్సవమూర్తులతో గ్రామస్తులు

బచ్చన్నపేట : ఆలీంపూర్‌లో పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎంపీటీసీ మసూద్

రఘునాథపల్లిలోని ఆలయంలో భక్తులు

జనగామ రూరల్‌లో..

జనగామ రూరల్ : మండలంలోని అన్ని గ్రామాల్లో సీతారాముల కల్యాణం బుధవారం ఘనంగా నిర్వహించారు. పెంబర్తి ఆలయ ఆవరణలో చలువ పందిళ్లు వేసి భక్తులకు సౌకర్యం కల్పించారు. అనంతరం రాములోరి కల్యాణం నిర్వహించారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండల కేంద్రంలోని సీతారామస్వామి దేవస్థాన ప్రాంగణంలో స్వామి వారి కల్యాణాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. సాగరంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీతారాముల కల్యాణాన్ని వీక్షించారు. ఆయా గ్రామాల కమిటీ నిర్వాహకులు రాములోరికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండలంలోని రామవరంలో జరిగిన సీతారాముల కల్యాణ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. పలు గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లింగాలఘనపురం : నవాబుపేట కోదండరామాలయం, జీడికల్ ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

దేవరుప్పలలో స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

కొడకండ్ల : రామవరం వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి

సివిల్స్ ర్యాంకర్ కౌశిక్‌కు అభినందనల వెల్లువ

కౌశిక్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి-నీలిమ దంపతులు

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 17 : సివిల్స్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 82వ ర్యాంకు సాధించిన జిల్లా కేంద్రానికి చెందిన మెరుగు కౌశిక్‌ను బుధవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి-నీలిమ దంపతులు ఘనంగా సన్మానించారు. అనంతరం పల్లా మాట్లాడుతూ సివిల్స్ ఫలితాల్లో జనగామ ప్రాంత కీర్తిని పెంపొందించిన కౌశిక్‌ను అభినందిస్తున్నట్లు తెలిపారు. నేటితరం యువత కౌశిక్‌ను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునాలింగయ్య, డీసీహెచ్ఎస్ డాక్టర్ పీ సుగుణాకర్‌రాజు, కౌశిక్ తల్లిదండ్రులు మెరుగు సుజాత-సుధాకర్ దంపతులు, గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బీ నవీన్‌కుమార్, వాసవీ గ్రేటర్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్, రాజు పాల్గొన్నారు.

అకాల వర్షంతో తడిసిన ధాన్యం

బండనాగారంలో తడిసిన ధాన్యం

బచ్చన్నపేట, ఏప్రిల్ 17 : అకాల వర్షంతో మండలంలోని బండనాగారం, బోనకొల్లూరు, లక్ష్మాపూర్, కేశిరెడ్డిపల్లి గ్రామాల్లో ధాన్యం తడిసింది. బుధవారం సాయంత్రం ఈదురుగాలులతో వర్షం కురవడంతో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం కష్టించి పంట పండిస్తే వరుణదేవుడి రూపంలో దెబ్బతిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

నర్మెటలో వాహనాల తనిఖీ

నర్మెట, ఏప్రిల్ 17: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో పోలీసులు బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎస్సై కన్నబోయిన శ్రీకాంత్‌యాదవ్ మాట్లాడుతూ రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్తే వివరాలుండాలని సూచించారు. లేకుంటే నగదును సీజ్ చేస్తామన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే గిఫ్ట్ ఆర్టికల్స్, నగదు రవాణాను అడ్డుకునేందుకు వాహనాల తనిఖీ చేస్తున్నట్లు ఆయన వివరించారు.

కంటిలోకి ఇనుప చువ్వ దిగి వ్యక్తి మృతి

నర్మెట, ఏప్రిల్ 17: తెల్లవారుజామున ఆరుబయటికి వచ్చిన వ్యక్తికి ఇనుప చువ్వ కంటిలోకి దిగడంతో మృతి చెందిన ఘటన మండలంలోని బొమ్మకూర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొమ్మకూర్‌కు చెందిన వంగాల ఐలయ్య(75) బుధవారం ఉదయం ఇంటి నుంచి బయటికి వస్తూ ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. ఈ ఘటనలో ఇనుప చువ్వ కంటిలోకి దిగడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని చికిత్సకోసం దవాఖానలో చేర్చగా మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ యాదవ్ తెలిపారు.

లింగాలఘనపురంలో గొర్రెల మేతకు వదిలేసిన ఎండిన వరి పొలం

600 ఎకరాల్లో ఎండిన వరి

ఆందోళనలో అన్నదాత

- లింగాలఘనపురంలో అడుగంటిన భూగర్భ జలాలు
- పంటలు ఎండి నష్టపోయిన రైతులు
- ప్రభుత్వం రైతుబంధు, పరిహారం అందించాలని డిమాండ్

ఎండిన వరి పొలంలో మహిళా రైతు నాగమణి(ఫైల్)

లింగాలఘనపురం, ఏప్రిల్ 17 : వ్యవసాయ బావులు, బోర్లు, చెరువులు, కుంటల్లో నీరు అడుగంటింది. దీంతో పంటలు ఎండిపోయి నష్టపోయామని రైతులు ఆవేదన చెందుతున్నారు. మండలంలో సుమారు 600ఎకరాల్లో వరి ఎండిపోయినట్లు నివేదికను వ్యవసాయ అధికారులు ప్రభుత్వానికి అందించారు. యాసంగి ప్రారంభంలో జలాలు ఉండగా రైతులు వరి పంట వేశారు. ప్రభుత్వం రైతుబంధు డబ్బులు ఆలస్యంగానైనా ఖాతాల్లో జమ చేస్తుందనే ఆశతో అప్పు తెచ్చి ఎవుసం పనులను ప్రారంభించారు. ఆతర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ఎకరాల్లోపు రైతులకు మాత్రమే రైతుబంధు డబ్బులు అందించింది. మిగతా రైతులు రైతుబంధు డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు. వ్యవసాయశాఖ అధికారులు మండలంలో మొదటి విడతలో 16,916 మంది రైతులు ఉన్నారని, రూ.18,47,98,768 విడుదల చేయాలని ప్రతిపాదించారు. ప్రభుత్వం 13,665 మంది రైతులకుగాను రూ,12,06,80,726 మాత్రమే విడుదల చేసింది. దీంతో ఇంకా 3,251 మంది రైతులు రైతుబంధు డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు. బావుల్లో, బోర్లలో భూగర్భజలాలు తగ్గి వరి పొలాలు ఎండిపోయాయి. పశువులు, గొర్రెలు, మేకలకు మేతకు వదిలేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారంతోపాటు రైతుబంధు డబ్బులు జమ చేసి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

ఎండిన వరిపంటను అమ్ముకున్న..

కేసీఆర్ ప్రభుత్వంలో అదనుకు రైతుబంధు డబ్బులు ఖాతాల్లో జమయ్యేవి. ప్రభుత్వం మారడంతో ఆలస్యంగానైనా వస్తాయనుకున్నాం. అప్పులు తెచ్చి పంట వేశాం. 5ఎకరాలు సాగుచేయగా రూ.1.30ఖర్చయ్యింది. రెండు ఎకరాలు ఎండిపోయింది. పశువుల మేతకు రూ.8వేలకు పంటను అమ్ముకున్న.

- ఏదునూరి వీరన్న, రైతు, లింగాలఘనపురం

రైతులను గోస పెట్టొద్దు..

రైతులను గోస పెట్టిన ఏ ప్రభుత్వం బాగుపడలేదు. 5ఎకరాల్లో వరిని వేస్తే 3ఎకరాలు ఎండిపోయిం ది. రైతుబంధు డబ్బులు రాలేదు. అటు పంట ఎండిపోయింది. నేడు నా కష్టాలు ఎవరికి చెప్పుకోవాలో తెల్వడంలేదు.

- దుంబాల వీరారెడ్డి, రైతు, నాగారం

ప్రభుత్వానికి నివేదిక అందించాం..

భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో మండలంలో వరి పంట ఎండిపోయింది. 600 ఎకరాల్లో వరి పంట ఎండి పోయిందని ప్రభుత్వానికి నివేదిక అందించాం. ఇప్పటివరకు 13,665 మంది రైతుల ఖాతాల్లో రైతుబంధు డబ్బులు రూ.12,06,80,726 జమచేశాం.

- వెంకటేశ్వర్లు, ఏవో, లింగాలఘనపురం

జనగామలో పెట్రోల్ పంపుల తనిఖీ

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 17 : జిల్లా కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపుల్లో బుధవారం ఆయిల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ డివిజన్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. డెన్సిటీ, ఫిల్టర్ పేపర్ టెస్టుల ద్వారా పెట్రోల్, డీజిల్ నాణ్యత ప్రమాణాలను పరిశీలించి వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయిల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డివిజన్ హెడ్ రోషన్ సవాయి మాట్లాడుతూ సరైన కొలతలు, నాణ్యతలే ప్రామాణికంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కృషి చేస్తుందన్నారు. ఇందుకనుగుణంగానే పెట్రోల్ పంపుల్లో పెట్రోల్, డీజిల్ విక్రయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది, పెట్రోల్ పంపుల డీలర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దేవరుప్పుల, ఏప్రిల్ 17: మండలంలోని మాధాపురానికి చెందిన మాచర్ల భిక్షపతి(45) రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్సై చెన్నకేశవులు తెలిపారు. మాచర్ల భిక్షపతి బుధవారం రామచంద్రాపురంలో స్నేహితుడి ఇంట్లో జరిగిన ఓ వేడుకకు బైక్‌పై వెళ్లి తిరిగి వస్తుండగా అదుపుతప్పి కిందపడిపోయాడు. తీవ్రంగా గాయపడిన భిక్షపతి అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్సై తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

WANTED

★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

లోన్స్

★SBH లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు శుభవార్త, ఎటువంటి సమస్యలున్న Solve చేసి లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్ : 9493910808.
NTW-323304

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565